నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 287 | మంగళవారం,10 మార్చ్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




# రైతు సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉంది: బండి సంజయ్



మెదక్,**వాస్తవ తెలంగాణ న్యూస్** రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉ ందని స్పష్టం చేశారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్, రైతుల వసతి గృహాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ.1.50000 కోట్లు కేటాయించారని ప్రస్తావించారు. ఆరోగ్యవంతమైన సమాజం తయారు కావాలంటే సేంద్రీయ వ్యవసాయం కొనసాగించాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయంతోనే ఆరోగ్య దేశం సాకారమవుతుందని తెలిపారు. దేశంలో 60 కోట్ల మంది రైతులు ఉండగా.. రాష్ట్రంలో 60 లక్షల మంది ఉన్నారని ప్రస్తావించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

# కేజ్రీవాల్, కవిత, మనీశ్ సిసోడియా సహా 23 మందికి నోటీసులు



ఢిల్లీ : **వాస్తవ తెలంగాణ న్యూస్:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో విచారణను రద్దు చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన అప్పీల్‌పై ఢిల్లీ హైకోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23 మందికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నిందితులకు రౌస్ ఎవెన్యూ కోర్టు ఇటీవల క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సీబీఐ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేసింది. ఈ పిటిషన్‌పై ఇవాళ ఢిల్లీ హైకోర్టు విచారణ జరిపింది. సీబీఐ తరపున సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. దర్యాప్తు సంస్థపై తీర్పులో ప్రత్యేక కోర్టు వ్యాఖ్యలపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. ఈడీ కేసు విచారణ వాయిదా వేయాలని ట్రయల్ కోర్టుకు సూచిస్తూ తదుపరి విచారణ వారం రోజులు వాయిదా వేసింది. వచ్చే సోమవారం తదుపరి విచా రణ చేపట్టనుంది. కాగా నిధుల ఆధారాలు, సాక్ష్యా లు లేకుండానే సీబీఐ కేసు నడిపి ందని, కుట్ర కోణం రుజువు చేయడంలో విఫలమైందని పేర్కొంటూ ఫిబ్రవరి 2026లో ట్రయల్ కోర్టు కేజ్రీవాల్, సిసోడియా, కవితలతో పాటు మొత్తం 23 మందిని ఈ కేసు నుండి విడుదల చేసింది.

# రేవంత్ పాలన..నల్లేరు మీద నడకా, నాచు మీద అడుగులా?

◆సంక్షేమ పథకాల అమలు... ప్రజల్లో ఆశలు ఎంతవరకు నెరవేరుతున్నాయి?

◆పార్టీలో సీనియర్ నేతల సమతుల్యత... అంతర్గత రాజకీయాల సవాలు

◆ సంక్షేమం -- ఖజానాపై భారం... ప్రభుత్వానికి పెద్ద పరీక్ష

◆తెలంగాణలో కాంగ్రెస్ భవిష్యత్తు... మరోసారి అధికారంలోకి వచ్చే అవకా శాలున్నాయా?

(మిగతా 3లో..)

# సింగరేణిలో టెండర్ల దందా బట్టబయలు

నెగెటివ్ బిడ్‌తో బయటపడ్డ కాంగ్రెస్ అసలు రంగు

సింగరేణి లాభాలకు గండి... కార్మికుల బోనస్‌కు కోత పెట్టే కుట్ర : మాజీమంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ న్యూస్** సింగరేణిలో టెండర్ల దందా బట్టబ యలై ందని బీఆర్‌ఎస్ ఎల్పీ ఉపనేత, మా జీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శి ంచారు. బీఆర్‌ఎస్ పోరా టంతో కాం గ్రెస్ సిండికేట్ బద్ధలైందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. -12 శాతం నెగెటివ్ బిడ్‌తో కాంగ్రెస్ అసలు రంగు బయటపడిందని పేర్కొన్నారు. కమీషన్ల కోసమే శ్రీరాంపూర్ టెండర్ ఫైనాన్షియల్ బిడ్‌ను ఏడుసార్లు వాయిదా వేసినట్టు బీఆర్‌ఎస్ ముందే చెప్పిందని గుర్తు చేశారు. గతంలో సిండికేట్ కుమ్మక్కుతో ం10 శాతం అదనంగా ప్రజాధనం దోపిడీకి గురైందనీ, ఇప్పుడు -12 శాతానికి టెండర్ వచ్చిందని తెలిపారు. ఓబీ పనుల్లో జాప్యంతో బొగ్గు ఉత్పత్తి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో కరెంటు కొనుగోలు చేస్తూ ప్రజల నెత్తిన చార్జీల భారం మోపుతున్నదని విమర్శించారు. సింగరేణి లాభాలకు గండి కొడుతూ కార్మికులు బోనస్‌కు కోత పెట్టే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆస్తి అయిన సింగరేణిని రాజకీయ కమీషన్లకు అడ్డాగా మార్చితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగెటివ్ బిడ్ ఇదేనని తెలిపారు. ముఖ్యమంత్రి బామ్మర్ది సృజన్‌రెడ్డి సిండికేట్‌ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగి వస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందని వివరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకుల వాటాల కోసం, ముఖ్యమంత్రి బంధువుల కమీషన్ల కోసం కాకుండా ప్రజల ప్రయోజనాల కోసం, తెలంగాణ సంపదను కాపాడే విధంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి టెండర్లలో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు. అవినీతికి ఆస్కారం ఇస్తున్న సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన కాంట్రాక్టర్ల సిండికేట్ భాగోతంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.




# త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు..

- జిల్లా కలెక్టర్, అధికారుల తో ప్రత్యేక సమావేశమై...
- జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం..

పత్రికారంగం చాలా ప్రత్యేకం...

- మీడియా ఫోర్త్ పిల్లర్..
- ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర కీలకం.
- టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

(మిగతా 3లో..)

# ఇజ్రాయెల్‌పై అమెరికా సీరియస్..!

హైదరాబాద్ : **వాస్తవ తెలంగాణ న్యూస్:** ఇరాన్‌పై దాడుల విషయంలో అమెరికా, ఇజ్రాయెల్ మధ్య తొలిసారిగా విభేదాలు వచ్చినట్లు తెలుస్తోంది. 30 ఇరాన్ ఆయిల్ డిపోలపై ఇజ్రాయెల్ దాడి చేయడంపై అమెరికా అసహనం వ్యక్తం చేసిందని ాఇఅశీం సంస్థ తెలిపింది. ముందుగా అనుకున్న దానికంటే ఇజ్రాయెల్ భారీగా దాడులు చేయడంపై ట్రంప్ అసంతృప్తిగా ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు చమురు ధరల పెరుగుదల తాత్కాలికమేనని.. అమెరికా, ప్రపంచ శాంతి కోసం ఆ మాత్రం మూల్యం చెల్లించక తప్పదని ట్రంప్ తెలిపారు.

# ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, **వాస్తవ తెలంగాణ న్యూస్:**యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాలు కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఒలింపిక్స్, కామన్ వెల్త్ కోసం తెలంగాణ క్రీడాకారులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. క్రీడాశాఖపై సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు.

**ఆ స్టేడియాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి..**

ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి అవుట్ డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించడంతోపాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. ఈ డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**ప్రణాళికలు సిద్ధం చేయాలి..**

ఒలింపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు.

(మిగతా 3లో..)

# వాడివేడిగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



న్యూఢిల్లీ : **వాస్తవ తెలంగాణ న్యూస్:**పార్లమెంట్ బడ్జెట్ మలి విడత సమావేశాలు సోమవారం నుంచి పున: ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ సమావేశాలు.. అత్యంత వాడివేడిగా సాగే అవకాశం కనిపిస్తోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై నేడు సభలో కీలక చర్చతో పాటు ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. కాంగ్రెస్ తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరగనుండగా.. దీనిపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. కాంగ్రెస్‌కు దీటైన జవాబు చెప్పి తీరుతామని.. ఒక వ్యక్తి మొండితనం కోసమే కాంగ్రెస్ అవిశ్వాసం తెస్తోందని.. స్పీకర్‌పై అవిశ్వాసం విషయంలో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదంటూ రిజుజు మండిపడ్డారు. కాగా.. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే.. రాజ్యసభలో పశ్చిమాసియా యుద్ధ పరిణామాలపై చర్చించాలంటూ ఖర్గే డిమాండ్ చేశారు. అప్పుడే వంట గ్యాస్ ధరలు పెంచారని, ముందుగా యుద్ధ పరిస్థితులపై చర్చించాలని విపక్షం పట్టుపట్టింది. విపక్షం నిరసనల మధ్యే రాజ్యసభలో కేంద్రం ప్రకటన చేసింది. పశ్చిమాసియా పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని... భారతీయుల భద్రతకు కేంద్రం కట్టుబడి ఉందని జైశంకర్ చెప్పారు. ఈ క్రమంలో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. మరోవైపు ... పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపి లు ఆందోళన చేపట్టారు. సస్పెండైన 8 మంది ఎంపి లు ఆందోళన చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారంటూ నినాదాలు చేశారు.

# మేడ్చల్ వాటర్: మేడ్చల్ నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై వేడెక్కిన రాజకీయం

## మేడ్చల్ నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై రాజకీయం వేడెక్కింది. బీఆర్ఎస్ నాయకుల ధర్నాపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందించారు.




**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్**

**రాజకీయ నాటకమని విమర్శ**

రెండు డివిజన్లలో నెలకొన్న తాగునీటి సమస్యను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ మేడ్చల్ జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ధర్నా కేవలం ఒక రాజకీయ నాటకమని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని వారు విమర్శించారు.

**ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ఆరోపణలు**

ఎన్నికల సమయంలో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టామని గొప్పలు చెప్పుకుని ఓట్లు దక్కించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, గెలిచిన తర్వాత మేడ్చల్ ప్రజల నీటి కష్టాలను గాలికొదిలేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. తన స్వంత కాలేజీలకు నీటిని తరలించుకుంటున్న ఎమ్మెల్యే, సామాన్య ప్రజల తాగునీటి అవసరాలను పట్టించుకోకపోవడం దారుణమని ధ్వజమెత్తారు.

**నిర్లక్ష్యంపై ఆగ్రహం**

నియోజకవర్గంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నప్పటికీ, ట్యాంకర్ల ద్వారా కనీసం నీటిని సరఫరా చేయడానికి కూడా ఎమ్మెల్యే ముందుకు రాకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శమని పేర్కొన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ప్రజల సమస్యలను రాజకీయ ఎజెండాగా మార్చి చౌకబారు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

**శాశ్వత పరిష్కారానికి హామీ**

ఆధారం లేని ఆరోపణలు మానుకోవాలని హితవు పలికిన కాంగ్రెస్ నాయకులు, తాము ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. తక్షణమే ప్రభావిత ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఘనపూర్ ప్రాజెక్ట్ ద్వారా మేడ్చల్‌కు అధిక శాతం నీరు వచ్చేలా చేసి, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రకటించారు.

**పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు రమణ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, మాజీ కౌన్సిలర్ చావ రాజుతో పాటు కాంగ్రెస్ నాయకులు బాలమల్లేష్, రామన్నగారి రాఘవేందర్ గౌడ్, మధుకర్ యాదవ్, రామస్వామి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, ఆకాష్, రఘుపతి రెడ్డి, వరద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో మంచి నీటి సమస్య తీర్చండి అంటూ.. డిప్యూటీ కమిషనర్ కాళ్లు మొక్కిన భాస్కర్ యాదవ్!







**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్** మేడ్చల్ జిహెచ్ఎంసి పరిధిలోని 297, 298 కిష్టాపూర్ - పూడూర్ డివిజన్ ప్రాంతాల్లో నెలకొన్న తీవ్ర మంచి నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిహెచ్ఎంసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఖాళీ కుండలు, బిందెలతో నిరసన తెలుపుతూ కొన్ని కుండలను పగలగొట్టి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్ మేడ్చల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుధాంశు కాళ్లు మొక్కుతూ ప్రజల తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వేడుకున్నారు. అనంతరం ఆయనకు వినతి పత్రం అందజేశారు.

**బీఆర్ఎస్ ప్రభుత్వంలో..**

ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. మేడ్చల్ జిహెచ్ఎంసి పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఎండాకాలం ప్రారంభం కాకముందే అనేక ప్రాంతాల్లో మంచి నీరు అందడం లేదని, కొన్నిచోట్ల డ్రైనేజీ కలిసిన నీరు వస్తోందని తెలిపారు. పారిశుధ్య సమస్యలపై అధికారులను అడిగితే వాహనాలకు డీజిల్ లేదని సమాధానం ఇస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందేదని భాస్కర్ యాదవ్ పేర్కొన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పలుమార్లు జలమండలి మరియు అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా స్పందన లేదన్నారు.

**పన్నులు వసూలు..**

మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేసిన తర్వాత ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కోట్ల రూపాయల పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కిష్టాపూర్ - పూడూర్ డివిజన్ ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

**పాల్గొన్న నాయకులు:**

ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ నవీన్ రెడ్డి, కౌన్సిలర్ నిశిత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఉమా నాగరాజు, గణేష్, బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకుడు చీర్ల చంద్రశేఖర్, నాయకులు శైలేందర్, విష్ణు చారి, శంభు ప్రభాకర్, మల్లికార్జున స్వామి, శంకర్, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# మేడ్చల్ వారియర్స్ క్రికెట్ ట్రోఫీ: యువతకు క్రీడాస్ఫూర్తే ఆయుధం - తోటకూర వజ్రేష్ యాదవ్





**మేడ్చల్, వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్** మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని మేడ్చల్ డివిజన్‌లో నిర్వహించిన "మేడ్చల్ వారియర్స్ క్రికెట్ ట్రోఫీ" పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.

**యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలి:**

ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ.. యువత కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి మరియు క్రమశిక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. మన ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారిని గుర్తించి ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు వేదికగా నిలుస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. **నిర్వాహకులకు అభినందనలు:** యువత కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఇంతటి భారీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న చీర్ల రమేష్‌ను వజ్రేష్ యాదవ్ గారు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ గారు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు పాల్గొని మ్యాచ్‌ను ఆసక్తిగా తిలకించారు.


# గంగోజీ పేటలో కాశపాగ ఇమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు





**వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి** చౌటకుర్ మండలం లోని గంగోజీ పేట్ మజీద్ లో ఇమ్మయ్య గారి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న మైనారిటీ సోదరుల కోసం ఇఫ్తార్ మరియు తమ్ (డిన్నర్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాశపాగ ఇమ్మయ్య గారు, పాల్గొని ఇఫ్తార్ విందు లో మైనార్టీ నాయకులతో కలసి హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం ఏర్పాటు చేసిన తమ్ (డిన్నర్) కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం, సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. ఈ నెలలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని ఆయన అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. బి.ఆర్.ఎస్ పాలనలో మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హనీఫ్. మన్సూర్, హైమ్మద్. గౌస్. యూసుఫ్. ఫక్కీర్. మౌలానా. అబ్దుల్ రహిమాన్ తదితరులు , మైనారిటీ నాయకులు, పాల్గొన్నారు.

# గంగయ్య బస్తీ వాసుల అంగీకారంతో త్వరలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్** /.నియోజకవర్గం లోని వార్డు 7 ప్రాంతంలోని గంగయ్య బస్తీలో 35 ఏళ్ల క్రితం ప్రభుత్వం నిర్మించి పేదలకు ఇచ్చిన ఇళ్ళు శిధిలావస్థకు చేరాయి .బస్తీ వాసులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను ఇటీవల కలసి ప్రమాదకరంగా మారిన తమ ఇళ్ళను కూల్చివేసి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. బస్తీ వాసుల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం తిరుమలగిరి తహసీల్దార్ బిక్షపతి ని వెంటబెట్టుకొని గంగయ్య బస్తీకి వెళ్ళి బస్తీ వాసులతో మాట్లాడారు. తహసీల్దార్ గారితో కలిసి శిధిలావస్థకు చేరిన ఇళ్ళను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే బస్తీ వాసులతో మాట్లాడుతూ అందరూ ఏకగ్రీవంగా తమ ఇళ్ళను కూల్చివేసి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించడానికి అంగీకరిస్తే ప్రభుత్వంతో మాట్లాడి, అధికారులతో కలిసి కార్యాచరణ ప్రారంభిస్తామని, ప్రాసెస్ పూర్తి అయి భూమి పూజ అయిన రోజు నుంచి పనులను మొదలుపెట్టి వేగవంతంగా పూర్తి చేయిస్తానని చెప్పారు. ఎమ్మెల్యే స్వయంగా తమ బస్తీని సందర్శించి తమ ఇళ్ళను పరిశీలించి నూతనంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తానని చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ బస్తీ పర్యటనలో ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సరిత, మురళీ ముదిరాజ్, జూలియస్ పాస్టర్ తదితరులు ఉన్నారు.

# గీతంకు వన మహోత్సవ అవార్డు మంత్రి వివేక్ చేతుల మీదుగా అందుకున్న గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ




**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్:** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గత ఏడాది (2025లో) చేపట్టిన పర్యావరణ స్థిరత్వం, హరిత కార్యక్రమాల నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వన మహోత్సవ అవార్డు -- 2026తో సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ యొక్క 2025-26 వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి జి.వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ అవార్డును అందుకున్నారు. పెద్దయెత్తున మొక్కలు పెంచడం, ప్రాంగణంలో పర్యావరణ హిత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్న సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. గీతం హైదరాబాదు ప్రాంగణం నిరంతరం మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహనా సదస్సులు, సమాజాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. తద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనడానికి, ప్రాంగణంలో ఆ సంస్కృతిని నిరంతరం కొనసాగించేలా ప్రోత్సహిస్తోంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు తదితరులు ప్రతిష్టాత్మక వన మహోత్సవ అవార్డును అందుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు. పర్యావరణ బాధ్యత, స్థిరమైన అభివృద్ధికి విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వారు అభివర్ణించారు.

# ఒలింపిక్స్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియాలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, శాట్స్ ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**సీఎంతో మంత్రి తుమ్మల భేటీ...**

సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలసి వివిధ అంశాలపై చర్చించారు. సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభోత్సవానికి సమయం కోరారు. కొహెడ మార్కెట్ పనులను త్వరితగతిన చేపట్టడానికి తగు ఆదేశాలను ఇవ్వాల్సిందిగా సూచించారు. రైతుల సౌకర్యార్థం త్వరలోనే శనగ, పొద్దుతిరుగుడు, మినుము, వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వెలుగుమట్లలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని మంత్రి తుమ్మల విన్నవించారు. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## నల్లపోచమ్మ దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- దోమడుగు బోనాల్లో వైభవంగా ప్రత్యేక పూజలు**

**- వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి**



**వాస్తవ తెలంగాణ న్యూస్:** మార్చి 09 గుమ్మడిదల మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి నల్లపోచమ్మ దయతో ప్రజల సుభిక్షంగా ఉండాలని వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగు వార్డులో నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తిశ్రద్ధల నడుమ ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా పురపాలక సంఘం వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. పోచమ్మ దీవెనతో గుమ్మడిదల ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషసమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. పురపాలక పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో కౌన్సిలర్లు అభి శెట్టి రాజశేఖర్ రాజిరెడ్డి సోనీ శేఖర్ రెడ్డి వరలక్ష్మి కృష్ణ ప్రమీల సంజీవరెడ్డి మాధవి సత్యనారాయణ, పద్మ వెంకట్రాంరెడ్డి అనంతారం మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి వెంకటేష్ మురళి పద్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన

**రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**వాస్తవ తెలంగాణ న్యూస్:**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి సూర్యాపేట మండ09 . సూర్యాపేట



జిల్లా బాలెంల గ్రామానికి చెందిన తాడూరి వెంకన్న సతీమణి శ్రీ॥శే॥ తాడూరి భాగ్యమ్మ దశదిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వారికి లి?10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు..

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం సంతోషకరం

**-నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతోనే సాధ్యం**

**-దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్**

**వాస్తవ తెలంగాణ న్యూస్:** గజ్వేల్ డివిజన్ ప్రతినిధి మార్చ్ 19, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల



పరిధిలోని దామరకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మనిషా రాజు గృహప్రవేశం సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పత్తి సర్పంచ్ యాదవ్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని,నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతోనే సాధ్యమని దామర కుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉ ందని,నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు దశలవారీగా వస్తాయని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉ ంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్,వార్డ్ సభ్యులు,నాయకులు రమేష్ యాదవ్,సంజీవ్,ప్రభు,రమేష్, బాల నరసింహులు భానుచందర్ బాలరాజు లక్ష్మయ్య బాలరాజు,ఆనంద్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ పాలన..నల్లేరు మీద నడకా, నాచు మీద అడుగులా?

**సంక్షేమ పథకాల అమలు... ప్రజల్లో ఆశలు ఎంతవరకు నెరవేరుతున్నాయి?**

**పార్టీలో సీనియర్ నేతల సమతుల్యత... అంతర్గత రాజకీయాల సవాలు**

**సంక్షేమం -- ఖజానాపై భారం... ప్రభుత్వానికి పెద్ద పరీక్ష**

**తెలంగాణలో కాంగ్రెస్ భవిష్యత్తు... మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశాలున్నాయా?**

**వాస్తవ తెలంగాణ** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ఎలా సాగుతోంది అనే ప్రశ్న ఇప్పుడు కేవలం రాజకీయ వర్గాల్లోనే కాదు, సాధారణ ప్రజల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. అధికార పక్షం తమ పాలనను సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని చెబుతుండగా, ప్రతిపక్షాలు మాత్రం అది ప్రచార రాజకీయాలకే పరిమితమైందని విమర్శలు చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో తెలంగాణ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన ప్రశ్న వినిపిస్తోంది. రేవంత్ రెడ్డి పరిపాలన నిజంగా నల్లేరు మీద నడకలా సాఫీగా సాగుతోందా? లేక నాచుమీద అడుగులు వేసినట్టుగా జాగ్రత్తగా ముందుకు సాగుతోందా? తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి ఎదుగుదల నిజంగా అసాధారణం. కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన నాయకత్వంలో జరిగిన పోరాటం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాది ంచింది. 119 స్థానాల్లో 64 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీ సాధించింది. అనంతరం 7 డిసెంబర్ 2023న రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అయితే ఎన్నికల్లో గెలవడం ఒక దశ అయితే, ఆ విజయాన్ని పాలనలో నిలబెట్టుకోవడం మరో పెద్ద సవాలు. ముఖ్యంగా రాజకీయంగా అత్యంత చురుకైన రాష్ట్రంగా పేరున్న తెలంగాణలో అది మరింత కఠినమైన పరీక్ష. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన వెంటనే రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య భీమా పరిమితి పెంపు, రైతులకు రుణమాఫీ వంటి కీలక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ప్రారంభించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా కోట్లాది కుటుంబాల నుంచి దరఖాస్తులు స్వీకరించి సంక్షేమ పథకాల అమలుకు పునాది వేసారు. ప్రభుత్వ వర్గాల ప్రకారం లక్షలాది కుటుంబాలు ఇప్పటికే ఈ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నాయి. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం రాష్ట్రవ్యాప్తంగా భారీ స్పందన పొందిందని చెబుతున్నారు.అయితే సంక్షేమ కార్యక్రమాల అమలు ఎంత వేగంగా సాగుతున్నా, వాటి వెనుక ఉన్న ఆర్థిక భారం గురించి కూడా చర్చ జరుగుతోంది. రైతుల రుణమాఫీ, సంక్షేమ పథకాలు, విద్యుత్ సబ్సిడీలు అన్నీ కలిసి రాష్ట్ర ఖజానాపై భారీ ఒత్తిడి పెంచుతున్నాయని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని అంచనాల ప్రకారం రైతుల రుణమాఫీ కోసం



వేల కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి. దీంతో సంక్షేమం మరియు ఆర్థిక స్థిరత్వం మధ్య సమతుల్యతను కాపాడటం ప్రభుత్వానికి ఒక కీలక పరీక్షగా మారింది.ఇక కాంగ్రెస్ పార్టీ అంతర్గత పరిస్థితుల విషయానికి వస్తే, ఈ పార్టీ నిర్మాణం ఇతర పార్టీలతో పోలిస్తే కొంత భిన్నంగా ఉ ంటుంది. ఒకే నాయకుడి చుట్టూ తిరిగే రాజకీయ సంస్కృతి కంటే, అనేక సీనియర్ నాయకులు, ప్రాంతీయ శక్తులు ఉన్న నిర్మాణం కాంగ్రెస్‌లో కనిపిస్తుంది. రేవంత్ రెడ్డి కంటే ఎక్కువ రాజకీయ అనుభవం కలిగిన నేతలు కూడా పార్టీలో ఉన్నారు. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల పంపకం, రాజకీయ సమతుల్యత వంటి అంశాలు కొంత అంతర్గత ఉద్రిక్తతలకు దారి తీసే అవకాశం ఉందని విశ్లేష కులు భావిస్తున్నారు. అయితే ఇప్పటివరకు అవి పెద్దగా బయటకు రాకపోవడం కూడా ఒక ఆసక్తికర అంశం.అదే సమయంలో ప్రభుత్వ నిర్ణయాలు కొన్ని ప్రతిపక్షాలకు విమర్శలకు అవకాశం ఇస్తున్నాయి. ముఖ్యంగా ముసి నది అభివృద్ధి ప్రాజెక్టుపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తుండగా, ప్రభుత్వం మాత్రం నగర అభివృద్ధి కోసం ఈ చర్యలు అవసరం అని చెబుతోంది. ఈ అంశం భవిష్యత్తులో రాజకీయంగా మరింత వేడి చర్చకు దారి తీసే అవకాశం ఉ ందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం కొన్ని కొత్త కార్యక్రమాలను కూడా ప్రకటిస్తోంది. మహిళల సాధికారత కోసం ప్రత్యేక పథకాలు, మహిళా రైతులకు యంత్రాల సహాయం వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. ఇటీవల మహిళా విద్యార్థులకు విద్యుత్ స్కూటర్లు అందించే ఆలోచనను కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో సానుకూల స్పందన తెచ్చే అవకాశముంది. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఒక వాస్తవం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి---ఇక్కడ ప్రజల తీర్పు చాలా వేగంగా మారుతుంది. ఒక ఎన్నికలో బలంగా కనిపించిన పార్టీ, మరుసటి ఎన్నికలోనే బలహీన పడిన ఉదాహరణలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఉన్నాయి. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందున్న అసలు పరీక్ష ఇప్పుడే ప్రారంభమైందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు నిజంగా అమలై వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తే కాంగ్రెస్‌కు అది పెద్ద రాజకీయ బలం అవుతుంది. కానీ ఆశలు నెరవేరకపోతే అదే అంశాలు ప్రతికూలతగా మారే ప్రమాదం కూడా ఉంది. అందుకే ప్రస్తుతం తెలంగాణలో కనిపిస్తున్న పరిస్థితి ఒక సందిగ్ధ రాజకీయ దశగా విశ్లేషకులు పేర్కొంటున్నారు.మొత్తానికి చూస్తే రేవంత్ రెడ్డి ముందున్న మార్గం పూర్తిగా సులభం కాదు. సంక్షేమ పథకాల అమలు, పార్టీ అంతర్గత సమతుల్యత, ప్రతిపక్షాల విమర్శలు---ఈ మూడు ఒత్తిళ్ల మధ్య ఆయన ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణం నిజంగా నల్లేరు మీద నడకలా మారుతుందా? లేక నాచు మీద జాగ్రత్తగా అడుగులు వేయాల్సిన మార్గమా? అన్నది చివరికి తెలంగాణ ప్రజల తీర్పే నిర్ణయించబోతోంది.

# త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు..

నిజామాబాద్,**వాస్తవ తెలంగాణ న్యూస్:** జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాల విషయమై జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రత్యేక సమావేశమై త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు . పత్రికా రంగానికి ఎంతో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లే వారధి మీడియా నేనని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బస్వా గార్డెన్ లో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ , రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్,నగర మేయర్ కూరగాయల ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పాగంగారెడ్డి, వేలే నెస్ ఆస్పత్రి ఎండీ అసద్ ఖాన్, వెల్నెస్ ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి రాజకీయ నాయకులు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ నూతన కార్యవర్గం ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

**టిపిసిసి అధ్యక్షుల చేతుల మీదుగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం..**

ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాణ కార్యదర్శి, కార్య వర్గ సభ్యులను టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి టీపీసీసీ అధ్యక్షులు సూచించారు

**నూతన కార్యవర్గానికి సన్మానం**

ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నూతన కార్యవర్గాన్ని ముఖ్య అతిథులు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షులను ముఖ్య అతిథులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇండ్లు నిర్మించి ఇవ్వాలి**

ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ,ఇళ్ల స్థలాల విషయమై ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఆధ్వర్యం లో జర్నలిస్టులు ముఖ్య అతిథులకు ఈ సందర్భం గా వినతి పత్రం అందజేశారు.

**జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా..**

పత్రికా రంగం చాలా ప్రత్యేకం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జర్నలిస్టుల్లో లేనిది రాజకీయ నాయకులు లేరనే సూక్తి నేను నమ్ముతానని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నా రాజకీయ మార్గంలో ఎందరో జర్నలిస్టులు నాకు ఎంతో సహకారం అందించారని ఈ సందర్భంగా తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యమని అన్నారు.సమాజంలో నాలుగో స్తంభమైన జర్నలిజం వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని పేర్కొన్నారు. నిజామాబాద్ జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తాము గుర్తిస్తున్నామని, వారి ఆరోగ్య భద్రత (హెల్త్ కార్డ్స్) విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. వార్తల సేకరణలో వాస్తవాలకు ప్రాధాన్యతనిస్తూ, పేదల గొంతుకగా నిలవాలని ఆయన నూతన కార్యవర్గానికి సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వానికి వివరించడంలోనూ జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని కోరారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎమ్మెల్సీగా తన మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు

**ఎన్నికైన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు వీరే..బి**

అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి డా॥ వాగ్మారే సుభాష్, కోశాధికారి రాజ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.రాజు, ఉపాధ్యక్షులు బైసా సంగీత,సతీష్ గౌడ్, గోవిందరాజు, సంయుక్త కార్యదర్శి రవీందర్ నాయక్,ఆంజనేయులు,



కార్యవర్గ సభ్యులు సితారే కృష్ణ, పబ్బ భూమేష్, ఆడెపు నరేంద్ర స్వామి, జి.భాస్కర్ గౌడ్, సందీప్ దేశ్ ముఖ్, కొట్టురు సుదర్శన్, రవి చరణ్ రెడ్డి, తాళ్ళ శ్రీధర్, ప్రీతం రెడ్డి, ఆడెపు శ్రీనివాస్, సి ఎస్ జయపాల్, కొక్కు రవి ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూ పాల్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ,నగర అధ్య క్షులు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, కాటిపల్లి నరేందర్ రెడ్డి, ఖుద్దూస్, వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ కె కె ఆర్ గార్డెన్స్ లో మహిళా దినోత్సవ వేడుకల్లో. రజితపరమేశ్వర్ రెడ్డి..







**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు ఉప్పల్ డివిజన్ కె కె ఆర్ గార్డెన్స్ లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ ఉమెన్స్ వింగ్స్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షురాలు ప్రసన్న బోల్డ్ మరియు పిలిప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ రజితపరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విభాగాలలో మహిళల విజయాలను గుర్తించి గౌరవించడానికి వార్షిక ప్రపంచ వేడుక . ఈ దినోత్సవం అనేక రంగాలలో మహిళల విజయాలను గుర్తించడానికి మరియు రూపం సమానత్వం కోసం వాదించడానికి అంకితం చేయబడింది. ఈ కార్యక్రమంలో ఫిలిప్స, బిషప్ సంధ్య ఆనంద్, గణమ్మ, దయానంద, ఇమాన్యుల్, మరియు ఎన్ సి సి మహిళలు పాల్గొన్నారు.

## చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఐఏ.ఎం ఎస్ఎంఈ ఎక్స్‌పో--2026 ప్రారంభోత్సవం లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి






**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ కార్యాలయ సముదాయం, ఫేజ్, ఐడీఏ చెర్లపల్లి, హైదరాబాద్‌లో నిర్వహించిన (సి ఐ ఏ) (ఎం ఎస్ ఎం ఈ) ఎక్స్‌పో--2026 (6వ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్) కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎక్స్‌పోను ప్రారంభించి వివిధ పారిశ్రామిక స్టాళ్లను సందర్శించారు. స్థానిక పరిశ్రమల అభివృద్ధి, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు (ఎం ఎస్ ఎం ఈ) ప్రోత్సాహం కల్పించే కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలు అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ హానర్‌గా టీఐఎఫ్ అధ్యక్షులు కె. సుధీర్ రెడ్డి, చెర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు డి. శ్రీనివాస రెడ్డి , కార్యదర్శి పీ.ఎస్. మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మహిపాల్ రెడ్డి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, సంఘ సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు ఈ ఎక్స్‌పోలో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్త కు మహిళా దినోత్స శుభాకాంక్షలు తెలిపినా బొంతుశ్రీదేవి యాదవ్"

### క్రిస్టియన్ కౌన్సిల్ మహిళా దినోత్సవం లో బొంతు శ్రీదేవి యాదవ్...






**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎన్ సీ సి తెలంగాణ మహిళా విభాగం ఆధ్వర్యంలో, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సమర్పణలో ఉప్పల్‌లోని కొమ్మిడి కిష్టా రెడ్డి ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక, సామాజిక మరియు నాయకత్వ కార్యక్రమాలు, డైనమిక్ ప్రశంసా--ఆరాధన, ప్రవచన వాక్యం మరియు అవార్డు కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు.

## ప్రజల స్వచ్ఛత, పరిశుభ్రత ప్రామాణికంగా 99, రోజుల శుభ్రత కార్యక్రమం.. పాల్గొన్నా ముప్పు శ్రీనివాస్ రెడ్డి..




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం శిల్పా నగర్ లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడం మరియు నివాసితులకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం లక్ష్యంగా "99 రోజుల క్లీనింగ్ ప్రోగ్రామ్" ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దతు తెలుపుతూ, కాలనీల అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమానికి శుభ్రత మరియు పౌర బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం కింద 99 రోజుల పాటు నిరంతర శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తూ చెత్త తొలగింపు, కాలువల శుభ్రపరచడం మరియు ప్రాంతంలో సమగ్ర పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచడం చేపడతారు.

విజన్ (దృష్టి): నాగారం శిల్పా నగర్‌ను ఒక ఆదర్శ శుభ్రమైన కాలనీగా తీర్చిదిద్దడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం మరియు ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. అలాగే ప్రజలు, స్థానిక నాయకత్వం మరియు అధికారులు కలిసి పనిచేసి శాశ్వత పారిశుధ్యాన్ని సాధించడం కూడా దీని ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో గణపురం కొండల్ రెడ్డి, చిన్నం రాజు సతీష్ గౌడ్, పంగా హరిబాబు (మాజీ కౌన్సిలర్) తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు శిల్పా నగర్ కాలనీ సభ్యులు పాల్గొని తమ మద్దతును తెలిపారు. ముఖ్యమైన ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండి నాయకత్వం వహిస్తున్న ముప్పు శ్రీనివాస్ రెడ్డి ని స్థానిక ప్రజలు అభినందించారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారంకు ఆదేశాలకు కార్యాలయాల్లో పెండింగ్ ఫైలు క్లియర్ చేయాలి, సానిటేషన్ నిర్వహించాలి, అధికారులు హాస్టల్స్ తనిఖీ చేసి పిల్లలతో కలిసి భోజనం చేయాలి, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,**



**వాస్తవ తెలంగాణ న్యూస్;** మార్చి 9 మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,(రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా అధికారులు, సంబంధిత మండలాల నుండి గూగుల్ మీట్ ద్వారా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు, వివిధ సమస్యలపై ప్రజల చేసుకున్న దరఖాస్తులను సానుకూలంగా వింటూ సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు, స్వయంగా, ఈ సోమవారం వినూత్న రీతిలో మండల ప్రధాన కార్య స్థానం నుండి తహసీల్దారులకు గూగుల్ మీట్ ద్వారా ఆదేశాలు జారీ చేసి సమస్యను పరిష్కరించాలని తెలిపారు,ప్రజలు చేస్తున్న న్యాయమైన సమస్యలల దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల సిఫారసు చేయాలని లేదా సరియైన విధంగా సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైల్ లను క్లియర్ చేయాలని, పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకుంటూ, అనవసరమైన స్క్రాప్ ను ఖండం చేయాలని, అట్టి నివేదికను ప్రతిరోజు సమర్పించాలని అధికారులను ఆదేశించారు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత సిబ్బంది తరచుగా వారికి కేటాయించిన వసతి గృహాలు హాస్టలను విద్యాసంస్థలను తనిఖీ చేస్తూ విద్యార్థిని, విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, వసతి గృహాలలో సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలం లాలుతండ కు చెందిన గుగులోతు సత్తి గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ఇనుగుర్తి శివారులోని తమ భూమికి ఆర్.ఓ.ఎఫ్.ఆర్. కింద సర్వే చేయించి పట్టా చేపించి ఇప్పించగలరని కోరారు. కేసముద్రం మండలం గాంధీనగర్ కు చెందిన భూక్య హుస్సేనీ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అట్టి ఇల్లును బేస్ మెంట్ వరకు నిర్మించుకున్నానని, అట్టి బేస్ మెంట్ ను పరిశీలించి తనకు బిల్లును మంజూరు చేయాలని కోరారు. బయ్యారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన భారతి తాము భార్య భర్తలము ఇద్దరము దివ్యాంగులమని ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకోగా తమకున్న దివ్యాగుల వాహనము నాలుగు చక్రాల వాహనముగా నమోదై ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో తమరి వద్ద పెండింగ్ లో ఉందని విచారించి సమస్య పరిష్కరించాలని కోరారు. నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన రాగిపల్లి వెంకటేశ్వర్లు నెల్లికుదురు గ్రామ శివారులో తమ తండ్రి గారికి చెందిన సర్వే నెంబర్ 2015-16 సంవత్సరం వరకు తమ తండ్రి గారి పేరు మీద రికార్డులో ఉండి 2016-24 సంవత్సరం ఇతరుల పేరుపై రికార్డు చూపిస్తుందని అట్టి రికార్డును సరిచేయగలరని కోరారు. జిల్లా వ్యాప్తంగా ( 136 ) దరఖాస్తులు వచ్చాయని వాటి పరిష్కారం నిమిత్తం తగు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు,లీగల్ సెల్ ద్వారా న్యాయ సలహాలు సూచనలు సమస్యల పరిష్కారం కోసం (5) దరఖాస్తులు వచ్చాయని వారికి సరియైన పరిష్కారం చూపి పంపడం జరిగింది ప్యార లీగల్ వాలంటరీ విజయ్ కుమార్ తెలిపారు, ఈ ప్రజావాణి కార్యక్రమంలో తొర్రూరు రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, జెడ్పి సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గూగుల్ మీ ద్వారా తహసిల్దారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 11 ఇయర్స్ అనివర్సరీ సందర్భంగా ఉస్మాన్ పుర యూత్ ఇఫ్తార్ విందు కార్యక్రమం





**వాస్తవ తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 9:కామారెడ్డి పట్టణంలో ఉస్మాన్ పుర కాలనీలో నీ 11వ సంవత్సర అనివర్సరీ ఇఫ్తార్ విందు పార్టీని ఉస్మాన్పుర యూత్ సభ్యులు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ముగింపు దశకు చేరుకుంటున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందులు సందడిగా సాగుతున్నాయి. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జరుపుకునే ఈ 'ఇఫ్తార్ విందు' కేవలం ఆహార నియమం మాత్రమే కాదు, అది ఒక సామాజిక ఐక్యతకు నిదర్శనం.?ముఖ్య ఉద్దేశ్యం: రోజంతా కఠిన ఉపవాసం (రోజా) ఉన్న ముస్లిం సోదరులు సూర్యాస్తమయం వేళ ఉపవాస విరమణ చేయడాన్ని ఇఫ్తార్ అంటారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసే 'ఇఫ్తార్ విందు' స్నేహానికి, శాంతికి వారధిగా నిలుస్తోంది.?మానవత్వం: ఆకలి విలువను తెలుసుకుంటూ, పేద ధనిక భేదం లేకుండా ఒకే వేదికపై కూర్చుని విందు ఆరగించడం ఇక్కడి ప్రత్యేకత.?మత సామరస్యం: హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకోవడం గంగా-జమునా తెహజీబ్ (మత సామరస్యం) సంస్కృతిని ప్రతిబింబిస్తోంది. తెలిపారు...

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల జిల్లాలో మహిళా దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న మంత్రి



**వాస్తవ తెలంగాణ న్యూస్:** ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 09 మహిళలకు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి సంతకం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంపై తొలి సంతకం చేసి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మణిదీప, వినాయక గ్రామ పరస్పర సహాయక పొదుపు మరియు పరపతి సహకార సంఘం నూతన భవనాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరుల చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇందులో భాగంగా మహిళా సంఘాలకి ఆర్టీసీ బస్సులు నడిపించుకునే అవకాశం కల్పించడంతోపాటు పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు సంఘటితంగా ఆర్థిక అభివృద్ధి సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు. రాజారాం పల్లి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధి చెందడానికి సహకరిస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. గ్రామంలో మటన్ ప్రాసెసింగ్ యూనిట్ తో పాటు మరిన్ని పథకాలను తీసుకురావడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలోని మహిళా సంఘాలకు సభ్యులకు స్వయం ఉపాధి కోసం అవకాశాలు కల్పించాలని గ్రామ సర్పంచి సంగ రమేష్ మంత్రి లక్ష్మణ్ కుమార్ ని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తమే కీలకం సైబర్ క్రైం డీఎస్పీ




ఖమ్మం, మార్చి 09 **వాస్తవ తెలంగాణ న్యూస్:** డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండేందుకు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండటమేనని సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్ అన్నారు. కిన్నెర నర్సింగ్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..బ్యాంక్ ఖాతా నుండి డబ్బు పోతే, వెంటనే బ్యాంక్‌కు సమాచారం అందించి ఖాతాను స్తంభింపజేయాలని తెలిపారు. అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకపోవడం, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం, వ్యక్తిగత/బ్యాంకింగ్ సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకపోవడం ద్వారా ఆన్‌లైన్ మోసాలను అరికట్టవచ్చని అన్నారు. సైబర్ మోసానికి గురైతే, వెంటనే 1930 హెల్ప్ లైన్ నంబర్ లేదా www.cybercrime.gov.iఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ స్టాకింగ్, నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్ మోసం, డిజిటల్ అరెస్ట్,వ్యాపార పెట్టుబడి,లోన్ యాప్, ఆన్‌లైన్ భద్రతా చిట్కాలు, పీఎం కిసాన్ యోజన ఏపీకే, బెట్టింగ్ యాప్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు, 1930, ఎన్సీఆర్పీ పోర్టల్ గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబర్ నేరాలపై విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజేశారు.

# విద్యార్థులకు పెన్సిల్ పాడ్స్ అందజేసిన ప్రొఫెసర్ గడదాస్ వెంకటేశ్వర్లు



**వాస్తవ తెలంగాణ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 9): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉమ్మడి అమ్రాబాద్ మండలం ఉడుమిళ్ళ గ్రామ ఆశ్రమ ఉన్నత (బాలికల)పాఠశాలలో విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గడదాసు వెంకటేశ్వర్లు పెన్సిల్, పాడ్స్ అందజేశారు. తన స్వగ్రామమైన గ్రామం చేరుకున్న సందర్భంగా పాఠశాలల సందర్శించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గడదాసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి జరిగే పదవ తరగతి పరీక్షల లో మంచి మార్కులు సాధించి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు, చదివిన పాఠశాలకు, పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు విద్యార్థులకు సూచించారు.

# విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం



**వాస్తవ తెలంగాణ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 9):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సోమవారం నాగర్ కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ మహబూబ్ నగర వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో విశ్రాంత నేత్రాధికారి సిహెచ్. గణేష్ 80 మంది కంటి రోగులను పరీక్షించి 45మందిని కంటి శుక్లాల ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి వారిని ప్రత్యేక అంబులెన్స్ లో కందూరు రామ్ రెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి కంటి శుక్లముల ఆపరేషన్ నిమిత్తమై పంపినారు. వీరికి అక్కడ ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్ తర్వాత బుధవారం అనగా 11 /3 /2026 నాడు అచ్చంపేట లో వదిలిపెట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో అచ్చంపేట డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ బిక్కులాల్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలందించడమే జీవన ధ్యేయం

- భగవంతుడి కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలి
- అంతర్వేదిు లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు
- రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు



**వాస్తవ తెలంగాణ న్యూస్:** మార్చి 09 గుమ్మడిదల మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి ప్రజలకు సేవలు అందించడమే తన ధ్యేయమని, భగవంతుడి కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలని, వారికి సేవలు అందించడమే తన జీవిత ప్రధాన లక్ష్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లాలోని అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని గుమ్మడిదల పురపాలక సంఘం చైర్మన్ కుమార్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి దర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కృపతో నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై వారి అభ్యున్నతి కోసం కృషి చేయడం ద్వారానే నిజమైన నాయకత్వం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి నాయకుడి బాధ్యతగా భావిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నద్ది విజయభాస్కర్ రెడ్డి, సురభి కుమార్ గౌడ్, అభి శెట్టి రాజశేఖర్ సత్యనారాయణ వెంకట్రాంరెడ్డి పొన్నాల శ్రీనివాస్ రెడ్డి దేవేందర్ రెడ్డి కొమ్ము శ్రీను సదానంద రెడ్డి రాయపు రెడ్డి మొగులయ్య సూర్యనారాయణ సంజీవరెడ్డి అర్జున్ గౌడ్ నరసింహారెడ్డి భాస్కర్ జయపాల్ రెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గుమ్మడిదల మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు సీజీఆర్ యువసేన సభ్యులు హాజరయ్యారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 09 **వాస్తవ తెలంగాణ న్యూస్:**జిల్లాలోని వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా కల్పించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ములకలపల్లి మండలంలో పర్యటించి ములకలపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మూకమామిడి లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన పరిస్థితులను పరిశీలించారు. అలాగే వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, ఆహారపదార్థాల నాణ్యత, పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్ పరీక్షలు పూర్తైన తర్వాత ఏ కోర్సులు చదవాలని భావిస్తున్నారు, భవిష్యత్తులో ఏ లక్ష్యాలు పెట్టుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని ఉన్నత విద్యలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రీ--ఫైనల్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్న తీరు గమనించి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పరీక్షలకు సమగ్రంగా సిద్ధం కావాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్ అందించాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి కూడా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉపయోగిస్తున్న పుస్తకాలను పరిశీలించి వారి రాత సామర్థ్యాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు తాగు నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ నీటి శుద్ధి కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. తాగు నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట చేసే సమయంలో పరిశుభ్రత ప్రమా .ణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులందరి బాధ్యత అని అన్నారు. వసతి గృహ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సమర్థంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వరి ఎంఈఓ సత్యనారాయణ, ఎంపీడీవో ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్, పాఠశాలల బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పోరాటాలను ఉధృతం చేయాలి

మారుపాక అనిల్ కుమార్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
డి హెచ్ పి ఎస్ జిల్లా రెండో మహాసభలు ప్రారంభం



**వాస్తవ తెలంగాణ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 9):దేశంలో దళితులు, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షలు రోజురోజుకూ పెరుగుతున్నాయని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. దళిత హక్కుల పోరాట సమితి( డి హెచ్ పి ఎస్) మహబూబ్ నగర్ రెండవ జిల్లా మహాసభలు జీ శ్రీనివాస్ అధ్యక్షతన సురవరం వెంకటరామిరెడ్డి భవన్ లో జరిగింది. ఈ మహాసభల ప్రారంభ సూచికగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి లక్ష్మీపతి జెండా ఆవిష్కరించారు.ఈసందర్భంగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సమానత్వ సమాజ నిర్మాణం ఇంకా దూరంలోనే ఉందని ఆయన పేర్కొన్నారు.సమాజంలో కుల వివక్ష, సామాజిక అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయని, దళితులపై దాడులు, భూస్వామ్య దోపిడీలు, అణచివేతలు తరచూ జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వాలు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను పూర్తిగా అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. ప్రత్యేకంగా దళితులకు కేటాయించాల్సిన సబ్ ప్లాన్ నిధులు సరైన విధంగా ఖర్చు చేయకుండా ఇతర అవసరాలకు మళ్లించడం తీవ్రమైన అన్యాయమని అన్నారు.దళితుల భూమి సమస్యలు, ఉపాధి సమస్యలు, విద్యా అవకాశాల లోపం, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేయకపోవడం వంటి సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సామాజిక ఉద్యమాలను బలంగా నిర్మించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలోప్రజాస్వామ్యపరమైన పోరాటాల ద్వారా మాత్రమే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని, దళితులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు. గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా ఉద్యమాలను నిర్మించి దళితుల హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వ సమాజ నిర్మాణం లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి (ఢీప్స్) రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తుందని మారుపాక అనిల్ కుమార్ తెలిపారు. దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బండి ముత్యాలమ్మ సన్నిధిలో విజయోత్సవ పూజలు

**గుమ్మడిదల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఆధిక్యం**
**22 వార్డుల్లో 15 వార్డులు కైవసం**
**నాలుగు గ్రామపంచాయతీల్లో ఘన విజయం**
**మొక్కు చెల్లించిన రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**
**ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో పూజలు**




**వాన్తవ తెలంగాణ న్యూన్:** మార్చి 09 గుమ్మడిదల మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు గాను 15 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను దక్కించుకున్నారు. మున్సిపాలిటీ స్థాయిలో స్పష్టమైన మెజార్టీ సాధించడం పార్టీకి రాజకీయంగా బలాన్ని చేకూర్చింది. అదే విధంగా మండలంలోని 8 గ్రామపంచాయతీలకు గాను 4 గ్రామపంచాయతీల్లో ఘనవిజయం నమోదు కావడం గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ఆధిపత్యాన్ని మరింత బలపరిచింది. ఈ విజయాల నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముందుండి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలతో కలిసి పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలో వెలిసిన బండి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో అర్చనలు నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు, ప్రజల మద్దతుతో సాధించిన విజయాన్ని అభివృద్ధి కార్యక్రమాల రూపంలో ప్రజలకు అందిస్తామని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామాల పురోగతికి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సద్ది విజయభాస్కర్ రెడ్డి సురభి కుమార్ గౌడ్ సత్యనారాయణ వెంకట్రాంరెడ్డి పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి కొమ్ము శ్రీను సదానంద రెడ్డి రాయపు రెడ్డి మొగులయ్య సూర్యనారాయణ ఆంజనేయులు సంజీవరెడ్డి అర్జున్ గౌడ్ నరసింహారెడ్డి భాస్కర్ జయపాల్ రెడ్డి రవీందర్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు సిజిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకం

**లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**వాస్తవ తెలంగాణ న్యూస్:**అచ్చంపేట (మార్చి 9): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, ప్రజాప్రతినిధులు ,నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**వాస్తవ తెలంగాణ న్యూస్:**అచ్చంపేట (మార్చి 9): టీపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల్ మహాదేవపూర్ గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్రెడ్డి వెంకటరెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇమ్మడి సైదులు, మండల పార్టీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, ఉప సర్పంచ్ లలితమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ మరియు ఏఈ మరియు ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి,వార్డ్ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ పార్టీ నాయకులు,గ్రామ యువకులు ,గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్య తండాలో పల్లె ప్రకృతి వనం క్లీన్



**వాస్తవ తెలంగాణ న్యూస్:** అచ్చంపేట (మార్చి 9): అచ్చంపేట మండల పరిధిలోని కన్యతండా గ్రామంలో సోమవారం సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ గత చందు నాయక ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి వనం క్లీనింగ్ చేశారు. పల్లె ప్రకృతి వనం క్లీనింగ్ కార్యక్రమాన్ని గ్రామ కూడలిలో గ్రామ ప్రజలతో కలసి గ్రామ సర్పంచ్ కేతవత్ చందర్ నాయక్ పంచాయతీ కార్యదర్శి భగవాన్ తో పాటు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు సామాజిక కార్యకర్త పాల్గొన్నారు.


# ఆర్డీవో కార్యాలయం ముందు గిరిజననేతల ధర్నా




**వాన్తవ తెలంగాణ న్యూస్:**అచ్చంపేట (మార్చి 9):2027 జనగణనలో గిరిజనులకు గుర్తింపుకు ప్రత్యేక కాలం కేటాయించాలని.గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్. సోమవారం అచ్చంపేట పట్టణంలోనిఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో గిరిజనులు 750 గిరిజన తెగలు ఉన్నాయని, వీరికి రాజ్యాంగం షెడ్యూల్ ట్రైబ్ గా గుర్తించిందని. కానీ జన గణనలో ప్రత్యేక కాలం కేటాయించకపోవడంతో హిందూ, ముస్లిం, క్రిస్టియన్, చిక్కు ఈ సాయి కాలం పెట్టారు. కానీ వీరికి షెడ్యూల్ ట్రైబ్ గా లేదా ప్రకృతి ఆరాధకులుగా ప్రత్యేక కాలం గుర్తించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం. ధర్మానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో కేంద్ర కమిటీ హోం మినిస్టర్ కి గిరిజన హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. గిరిజనులకు ప్రత్యేక సంస్కృతి, సాంప్రదాయం, వేష భాష, ఆచారాలు ఉన్నాయి మీరు ప్రత్యేకంగా అడవులను ఆసరా చేసుకుని తండా, గూడెం లలో ఉన్నారు. కనుక 2027 జనగణన గిరిజనులను షెడ్యూల్ ట్రైబ్ గా గుర్తించే కాలాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము.రాజ్యాంగం కల్పించిన షెడ్యూల్ ట్రైబ్ ను అనేక మతాల కాలంలో రైట్ మార్క్ చేస్తూ వీరి యొక్క మనుగడకు నష్టం జరిగే విధంగా ఉందన్నారు. మొత్తం జనాభా లెక్కించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కనుక తక్షణమే ప్రత్యేకకాలాన్ని గిరిజనులను గుర్తించాల్సిందిగా కోరుతున్నామని. ఇది కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మీ ద్వారా కోరుతున్నామని అన్నారు. అనంతరం ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ దేశ నాయక్ జిల్లా గౌరవ అధ్యక్షులు ,కే రవి నాయక్ జిల్లా అధ్యక్షులు ఎస్ అశోక్ నాయక్ జిల్లా కార్యదర్శి ఎం శంకర్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం తిరుపతి నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి శివ ప్రచండ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ శ్రీను కే శ్రీను ఎం వాలియ నాయక్ బి శ్రీనివాసులు కే గోపాల్, శ్రీను లక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన : కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

**వాస్తవ తెలంగాణ** ధర్మపురి మార్చి 9 జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సబ్బు సత్యనారాయణ కు ఇటీవల యాక్సిడెంట్ కాగా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామం వాస్తవ్యులు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను కలిసి తన గాధను వివరించగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు వెంటనే ప్రభుత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 175000/- చెక్కు మంజూరు చేయించి ఆదివారం సబ్బు సత్యనారాయణ కు అందించారు ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా డబ్బులు మంజూరు చేయించిన జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భుజంగరావు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# ఘనంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవ వేడుకలు : హాజరై ప్రత్యేక పూజ జరిపిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి. కృష్ణారావు



**వాన్తవ తెలంగాణ న్యూన్:** ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 9 జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా భక్తుల గోవింద నామ స్మరణల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ రథోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం ఆలయ పూజారులు తులసి కంకణంతో కట్టి స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కు రవి పాలకవర్గ సభ్యులు తిమ్మాపూర్ నాయకులు భుజంగరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జువ్వాడి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



**వాస్తవ తెలంగాణ న్యూస్:** మార్చి 09 రామచంద్రపురం మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానికంగా రామచంద్రాపురం జిహెచ్ఎంసి పరిధిలోని పారిశుధ్య కార్మిక మహిళలను శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం ఘనంగా సన్మానించారు.సమాజ శుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో బలరాం గారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు సమాజ ఆరోగ్య రక్షకులని పేర్కొన్నారు. వారు చేసే సేవలు ఎంతో గొప్పవని వారి కృషి వల్లనే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు. మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారని, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ చిన్న బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సతీష్ తుకారాం గారు ఆదర్శ పాల్గొన్నారు.

# దేవదేవుని ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలి..

**ఘనంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథ రథోత్సవాలు..**
**హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**వాస్తవ తెలంగాణ న్యూస్:**ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి మార్చు 9 జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం రథోత్సవం కార్యక్రమాన్ని ధర్మపురిలో ఘనంగా నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే రథోత్సవ కార్యక్రమం ప్రతి యేటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దయతో పుష్కరాల సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ లో తనకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం తరుపున పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


# పేద, మధ్య తరగతి ప్రజల కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 09 : గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద, మధ్య తరగతి ప్రజల కల సాకారం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రొసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని, కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ జేఏసీ జిల్లా చైర్మన్ గా లంకదాసరి దేవదాసు

**వాస్తవ తెలంగాణ న్యూస్:**జగిత్యాల ప్రతినిధి, మార్చి 09 : జగిత్యాల



జిల్లా కేంద్రంలో దివ్యాంగ స్క్రీనింగ్ కమిటీ, టీడీజీఏ జిల్లాలోని అన్ని సంఘాలు సంయుక్తంగా జిల్లా దివ్యాంగ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ గా లంకదాసరి దేవదాసును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా జాక్ చైర్మన్ దేవదాసు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నాకు అప్పజెప్పిన ఈ పదవికి పూర్తి భాద్యత వహిస్తూ, దివ్యాంగులు ఎదుర్కొనే అన్ని సమస్యలపై పోరాడుతానని, అందరికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ నాకు అప్పచెప్పిన పనికి పూర్తి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘ నాయకులు మాదాసు ప్రవీణ్, టీడీజీఏ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు బాబుజాన్, నులుగొండ భాస్కర్, శ్రవణ్, అన్ని మండలాల దివ్యాంగ నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి ఫూలే ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న సాయిూశ్వరి



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 09 : కోరుట్ల పట్టణానికి చెందిన అంగన్వాడీ టీచర్ మ్యాకల సాయిూశ్వరి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. సమాజానికి చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ అమెరికాలోని లూసియానా యూనివర్సిటీ 2026 సంవత్సరానికి గాను ప్రదానం చేస్తున్న "సావిత్రిబాయి ఫూలే బెస్ట్ ఉమెన్ లీడర్‌షిప్ ఇంటర్నేషనల్ అవార్డు"కు ఆమె ఎంపికయ్యారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధులు ఆమెకు ఈ అవార్డును అందజేశారు. కోరుట్ల పట్టణ కేంద్రంలో అంగన్వాడీ టీచర్‌గా సేవలందిస్తున్న సాయిూశ్వరి, అంగన్వాడీ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా కొనసాగుతూ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం ఆమె చేసిన కృషికి గుర్తింపుగానే ఈ అంతర్జాతీయ అవార్డు లభించింది. సాయిూశ్వరి ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల అంగన్వాడీ టీచర్ సంఘాల నాయకులు, సహచరులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమెకు అభినందనలు తెలిపారు. అవార్డు ప్రదాన కార్యక్రమంలో నేషనల్ డైరెక్టర్ డాక్టర్ రాధికా, నేషనల్ సెక్రటరీ డాక్టర్ రమేష్ దిగంకురి, స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సాహసం.. ప్రజల తోడ్పాటు: -పట్టపగలే గొలుసు దొంగను పట్టుకున్న కామారెడ్డి పోలీసులు



**వాస్తవ తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 9: వివరాలు వెల్లడించిన కామారెడ్డి ఎస్‌హెచ్ఓ నరహరికామారెడ్డి పట్టణ నడిబొడ్డున పట్టపగలే జరిగిన గొలుసు దొంగతనం ఘటనలో పోలీసులు మెరుపువేగంతో స్పందించి నిందితుడిని నిమిషాల వ్యవధిలోనే పట్టుకున్నారు. మహిళాపై దాడి చేసి బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోవాలని ప్రయత్నించిన దొంగను పోలీసులు, స్థానిక ప్రజల సహకారంతో వెంటాడి పట్టుకోవడంతో పాటు బాధితురాలి ఆభరణాన్ని క్షేమంగా రికవరీ చేసి ఆమెకు అందించారు. ఈ ఘటనతో కామారెడ్డి పోలీసులు ప్రజల రక్షణలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారని మరోసారి నిరూపితమైంది.నిన్న మార్చి 8వ తేదీ సాయంత్రం సుమారు 4:00 గంటల సమయంలో ఇసాయిపేట గ్రామానికి చెందిన పుల్లి భారతి (56) కూరగాయలు కొనుగోలు చేసి పాత బస్టాండ్ వైపు నడుచుకుంటూ వెళుతుండగా, స్టేషన్ రోడ్‌లోని డీసీబీ బ్యాంక్ వద్ద మద్దికుంటకు చెందిన గుండెబోయిన స్వామి (22) అనే యువకుడు ఆమెపై దాడి చేసి, మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోవడానికి ప్రయత్నించాడు. బాధితురాలు ప్రాణభయంతో కేకలు వేయడంతో, ఆ ప్రాంతంలో విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్స్ మధు మరియు కళ్యాణ్ తక్షణమే స్పందించి, స్థానిక ప్రజల సహాయంతో నిందితుడిని సినిమా ఫక్కీలో వెంబడించి పట్టుకున్నారు.నిందితుడి నుంచి రూ. 4,80,000/- విలువ చేసే 3 తులాల పుస్తెల తాడును మరియు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కామారెడ్డి టౌన్ ఎస్‌హెచ్ఓ నరహరి తెలిపారు. విధి నిర్వహణలో అత్యంత అంకితభావం ప్రదర్శించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్స్ మధు మరియు కళ్యాణ్‌లను జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. "ప్రజల రక్షణే మా ప్రథమ కర్తవ్యం" అని ఈ ఘటన ద్వారా కామారెడ్డి పోలీసులు నిరూపించారని, మహిళలు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి ఎస్.హెచ్.ఓ నరహరి తెలిపారు.

# రైతు భరోసా.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జనిధులు విడుదల చెయ్యకపోతే ఉద్యమిస్తాం

## తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ

**వాస్తవ తెలంగాణ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 9): రైతు భరోసా నిధులు మరియు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చింతల ఆంజనేయులు అధ్యక్షతన ఈ జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడుతు. డిసెంబర్ లోనే రైతు భరోసా నిధులను విడుదల చేయాల్సి ఉన్న ప్రభుత్వం ఊరించడం తప్ప రైతు భరోసా అమలు లో నిర్లక్ష్యం వ్యవహరించడం



దారుణమని విమర్శించారు. అలాగే భూమి లేని పేదలకు ప్రతి యేటా 12000నగదు ఇస్తమని కాంగ్రెస్ రెండు యేండ్ల పాలనలో కేవలం 6000వేలు మాత్రమే యిచ్చి ఇంకా 18000రూపాయలు ఇవ్వడం లేదని ప్రభుత్వతీరును దుయ్య బట్టారు. ఈ విదంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లు ప్రకటన లకే పరిమితం అయ్యాయని విమర్శించారు. మున్సిపాల్ ఎన్నికల కోడ్ ముగియా గానే రైతు భరోసా నిధులు రైతు ల ఖాతాల్లో జమ చేస్తామనిచెప్పి తీరా కేబినెట్ ఎజెండా లోనే రైతు భరోసా ఊసే ఎత్త లేదని అన్నారు. కేంద్రం లోని బీజేపీ మహాత్మాగాంధీజాతీయ గ్రామీణ ఉపాధిచట్టం ను మర్చి వీబీజీ రాంజీ గా మార్చడంను విరమించు కోవాలని డీమాండ్ చేశారు. ఉపాధి లో ఏడాదికి 200రోజుల పనులు కల్పించాలని రోజు కూలి. పని జరిగే ప్రదేశం లో కనీస వసతులు ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ ముఖ్య నాయకులు ఎస్ మల్లేష్ నాగరాజు వర్ధశీ సైదులు భాస్కర్ బాలస్వామి శివ రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో అర్జీదారులనుండి అర్జీలను స్వీకరించిన -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**వాస్తవ తెలంగాణ న్యూస్:** కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 9: జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 97 దరఖాస్తులు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, భూ సంబంధిత, సంక్షేమ పథకాలు , ఇతర సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్ లకు దరఖాస్తులు సమర్పించారు. ప్రతి దరఖాస్తును కలెక్టర్ ఓపికగా స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు అందిస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను ప్రాధాన్యత గా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలం లో పాల్గొనాలని, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, అన్ని కార్యక్రమాలలో అందరూ పాల్గొనాలని పరిశుభ్రత లో జిల్లాను ముందుంచాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా అమలు జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యం లో ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓ లు) మండల పంచాయతీ అధికారులు (ఎంపీఓ లు)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పేరుకుపోయిన ఘన వ్యర్థాలను (సాలిడ్ వేస్ట్) తొలగించడం, ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం , వాటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే పల్లె ప్రకృతి వనాలలో ఉన్న సదుపాయాల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అన్ని సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలను సందర్శించి, నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలిస్తూ వాటిలో పాల్గొనాలని సూచించారు.నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించాలని, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు రోజువారీ నివేదికను (డైలీ రిపోర్ట్) నిర్దేశించిన ఫార్మాట్‌లో సంతకాలతో సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు నిర్దేశించిన ఫార్మాట్‌లో సమాచారాన్ని సేకరించి, సకాలం లో జిల్లా పంచాయతీ అధికారుల కార్యాలయానికి సాఫ్ట్ కాపీతో పాటు సంతకాలతో కూడిన హార్డ్ కాపీని సమర్పించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని గ్రామాల్లో సమర్థవంతంగా అమలు చేసి, పరిశుభ్రత పరంగా జిల్లాను ముందుండేలా అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి చెత్త తొలగింపు, ఘన వ్యర్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గుజ్జులకు బిజెపి సీనియర్ నాయకుల పరామర్శ



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 09 : బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డికి ఇటీవల శస్త్రచికిత్స జరగడంతో జగిత్యాల బిజెపి సీనియర్ నాయకులు ఆదివారం ఆయనను వారిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో ముదిగంటి రవీందర్ రెడ్డి, ఏసీఎస్ రాజు, కందుకూరి రవి బాబు, సిపెల్లి రవీందర్, బెజ్జంకి లక్ష్మన్ తదితరులు పరామర్శించారు.

# ఏబీవీపీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పూర్వ నాయకులు



**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 09 : కరీంనగర్ లోని నూతన ఏబీవీపీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆదివారం పూర్వ ఎబిబిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.."ఇది కేవలం ఒక భవనం కాదు, సమిష్టి సంకల్పం, విద్యార్థుల నేతృత్వంలోని దేశ నిర్మాణం పట్ల ఏబీవీపీ నిబద్ధతకు చిహ్నం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి రవీందర్ రెడ్డి, ఏసీఎస్ రాజు, కందుకూరి రవి బాబు, సిపెల్లి రవీందర్, బెజ్జంకి సంపూర్ణ చారి, బొనగిరి దేవయ్య, మ్యాన మహేష్ బాబు, అన్నల్ దాస్ మురళి, బేజ్జంకి లక్ష్మన్, చింత గంగాధర్, బిఎంఎస్ సుదీర్, సుభాష్, తీట్ల అరుణ్ తదితర ఎబివిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**వాస్తవ తెలంగాణ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 9): ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల అర్జీలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు శ్యాంప్రసాద్ లాల్, అమరేందర్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయంతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలు వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 44 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు అర్జునులను సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు అర్జీలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యత వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అదేవిధంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అధికారులు పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సక్రమంగా నిర్వహిస్తూ, పెండింగ్ ఫైల్స్, ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి వ్యవసాయ మంత్రిని కోరిన జగిత్యాల ఎమ్మెల్యే

**వాస్తవ తెలంగాణ న్యూస్:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 09 : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం హైదరాబాద్ లో కలిశారు. జగిత్యాల నియోజకవర్గంలో మొక్కజొన్న పంట అధిక మొత్తంలో సాగు చేయడం జరిగిందని, మొక్కజొన్న పంట కోత దశకు వచ్చినందున రైతులకు ఇబ్బంది లేకుండా, దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ద్వారా మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరగా, వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.



# రిలీజ్ కి ముందే రికార్డ్..

## రిలీజ్‌కు ముందే వారణాసి మూవీ రికార్డ్
## ఓవర్సీస్ రైట్స్‌కు 160 కోట్ల భారీ ఆఫర్
## శ్రీరాముడిగా కనిపించనున్న మహేష్ బాబు
## ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్న భారీ చిత్రం
## 2027లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి.. ఈ ఇద్దరి కాంబినేషన్లో రూపొందుతోన్న క్రేజీ పాన్ వరల్డ్ మూవీ వారణాసి. ఈ సినిమా టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియో రిలీజ్ చేసినప్పటి నుంచి అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ఈ క్రేజీ మూవీ ఎప్పుడెప్పుడు వస్తుందా అని సూపర్ స్టార్ ఫ్యాన్స్ మాత్రమే కాదు.. సినీ అభిమానులు అందరూ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే.. ఈ సినిమా రిలీజ్ కాకుండానే.. నయా రికార్డ్ సెట్ చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇంతకీ.. వారణాసి సెట్ చేసిన నయా రికార్డ్ ఏంటి..?

**160 కోట్ల భారీ ఆఫర్..**

ఈ క్రేజీ మూవీ థియేట్రికల్ రైట్స్ కోసం భారీ ఆఫర్స్ వస్తున్నాయట. ఈ సినిమా రిలీజ్ కి ఇంకా సంవత్సరం ఉండగా ఇప్పటి నుంచే క్రేజీ ఆఫర్స్ ఇస్తున్నాయట కొన్ని డిస్ట్రిబ్యూషన్ సంస్థలు. తాజాగా ఓ డిస్ట్రిబ్యూషన్ సంస్థ వారణాసి సినిమాకి ఓవర్ సీస్ రైట్స్ కు గాను 160 కోట్లు ఆఫర్ ఇచ్చినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ఇందులో వాస్తవం ఎంత అనేది తెలియదు కానీ.. ఈ ఆఫర్ నిజమే అన్నట్టుగా జోరుగా వార్తలు రావడం ఆసక్తిగా మారింది. ఓవర్ సీస్ రైట్స్ కోసం ఇంత వరకు ఏ సినిమాకి ఇంత భారీ ఆఫర్ ఇవ్వలేదు. ఓవర్ సీస్ రైట్స్ రూపంలో ఇంత మొత్తం అందుకున్న తొలి భారతీయ సినిమాగా వారణాసి రికార్డ్ సృష్టించబోతుందని టాక్ వినిపిస్తోంది.

**శ్రీరాముడు గా మహేష్ బాబు..**

ఈ సినిమా విషయానికి వస్తే.. ఫాంటసీ టచ్ తో ఉండే మైథలాజికల్ జోనర్ మూవీగా రూపొందుతోంది. ఇందులో మహేష్ బాబు పాత్రలు చాలా డిఫరెంట్ గా ఉంటాయని.. ముఖ్యంగా మహేష్ బాబు శ్రీరాముడుగా కనిపించబోతున్నాడనే వార్త మరింతగా అంచనాలు పెంచేసింది. మహేష్ బాబు కెరీర్ లో ఇది భారీ ప్రాజెక్ట్. స్వయంగా మహేష్ బాబు ఇది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని.. లైఫ్ లో ఒక్కసారి మాత్రమే వచ్చే ఛాన్స్ అని.. ఈ సినిమా గురించి ఎవరు ఎన్ని రకాలుగా ఊహించుకున్నా.. అంతకు మించి ఉంటుందని చెప్పడంతో మరింత బజ్ క్రియేట్ అయ్యింది.

**ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో..**

ఇందులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా మందాకినిగా నటిస్తుంది. అలాగే మాలీవుడ్ స్టార్ పృధ్వీరాజ్ సుకుమార్ విలన్ కుంభ పాత్రలో కనిపించబోతున్నాడు. ఆస్కార్ అవార్డ్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ పై కే.ఎల్. నారాయణ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో రూపొందుతోన్న ఈ సినిమాని 2027లో ఏప్రిల్ 7న వరల్డ్ వైడ్ గా భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. 120కి పైగా దేశాల్లో ఈ సినిమాని రిలీజ్ చేయనున్నారు. మరి.. రిలీజ్ కి ముందే సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. ఇక రిలీజ్ తర్వాత ఎలాంటి రికార్డులు సెట్ చేస్తుందో చూడాలి.

# దళపతి విజయ్ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్!



దళపతి విజయ్ కథానాయకుడిగా నటించిన చివరి సినిమా -జన నాయగన్-. హెచ్. వినోద్ దర్శకత్వంలో అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని కెవీఎన్ ప్రొడక్షన్స్ అధినేత వెంకట్ కె. నారాయణన్ నిర్మించారు. తెలుగు సూపర్ హిట్ ఫిల్మ్ -భగవంత్ కేసరి- ఆధారంగా దీన్ని రూపొందించారు. అయితే ఈ మూవీ స్టోరీని యాజిటీజ్ తీసుకోకుండా కథలో మార్పులు చేర్పులు చేసి దేశ భక్తి అంశాన్ని జోడించి ఇండియన్ ఆర్మీకి సంబంధించిన కీలక అంశాలతో ఈ మూవీని రూపొందించారు. అవే ఇప్పుడు సినిమా సెన్సార్ వివాదంలో చిక్కుకోవడానికి ప్రధాన కారణంగా నిలిచాయి. సెంకండ్ హాఫ్, బాబీ డియోల్ క్యారెక్టర్‌కు సంబంధించిన సన్నివేశాలు, ఏఐ హ్యూమనాయిడ్ రోబోస్ కు సంబంధించిన పలు కీలక ఘట్టాలని జోడించారు. జనవరి 9న అత్యంత భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. అయితే సెన్సార్ బృందం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సెన్సార్ సర్టిఫికెట్‌కు నిరాకరించడంతో జనవరి 9న రిలీజ్ చేయాల్సిన -జన నాయగన్- అర్థాంతరంగా నిలిచిపోయింది. ఇక్కడి నుంచే సినిమా రిలీజ్ స్టోరీ చిత్ర విచిత్ర మైన మలుపులు తిరుగుతూ వస్తోంది. ఫైనల్‌గా చిత్ర బృందం సెన్సార్ వారు సూచించిన కట్స్‌ని ఆమోదించి ఫైనల్ కట్‌ని రివిజన్ కమిటీకి పంపించారు. మార్చి 9, మధ్యాహ్నం 2 గంటలకు రివిజన్ కమిటీ సినిమా చూసి ఫైనల్ సర్టిఫికెట్ జారీ చేస్తుందని వార్తలు వినిపించాయి. దీంతో అందరు ఆ క్షణం కోసం ఆసక్తిగా ఎదురుచూడటం మొదలు పెట్టారు. అయితే కమిటీలో ఓ సభ్యుడికి అనారోగ్యం కారణంగా ఈ సినిమా రివైజింగ్ కమిటీ స్క్రీనింగ్ వాయిదా పడింది. దీంతో విజయ్ అభిమానులు షాక్ కు గురవుతున్నారు. దళపతి విజయ్ నటించిన చివరి సినిమా -జన నాయగన్- ఇప్పట్లో రిలీజ్ అవుతుందా? అని నిట్టూరుస్తున్నారు. రివైజింగ్ కమిటీ స్క్రీనింగ్ చివరి నిమిషంలో వాయిదాపడటంతో -జన నాయగన్- రిలీజ్‌పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ఈ సినిమా థియేటర్లలోకి వచ్చేస్తుందన్న నమ్మకం కూడా అభిమానుల్లో సన్నగిల్లుతోంది. తాజా పరిణామాల నేపథ్యంలో -జన నాయగన్- ఇప్పట్లో రిలీజ్ అయ్యే అవకాశాలు కనిపించడం లేదని అభిమానులు, కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. అయితే ఏప్రిల్ లో కుదరకపోతే జూన్‌లో అయినా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. జూన్ 22న దళపతి విజయ్ పుట్టిన రోజు వేడుకలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మేకర్స్ ఈ మూవీని జూన్ 18న భారీ స్థాయిలో రిలీజ్ చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నారని తెలిసింది. ఆ రోజైనా -జన నాయగన్- రిలీజ్ అవుతుందా? లేక ఎప్పటిలాగే రిలీజ్ వాయిదా పడి షాక్ ఇస్తుందా? అనే చర్చ జరుగుతోంది. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రలో మమితా బైజు నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రకాష్ రాజ్, ప్రియమణి, గౌతమ్ మీనన్, నరేన్, రెబామోనిక జాన్ తదతరులు నటిస్తున్నారు.

# మొదటి సినిమా టైమ్‌లో తెలుగు రాదు... కానీ ఇప్పుడేమో!

టాలీవుడ్‌లో వేగంగా ఎదుగుతున్న హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన సంయుక్త మీనన్ ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్నేళ్లుగా ఆమె నటించిన సినిమాలు వరుస విజయాలను అందుకోవడంతో ఇండస్ట్రీలో ఆమెకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న సంయుక్త చేసిన కొన్ని వ్యాఖ్యలు, ముఖ్యంగా ఆమె తెలుగులో మాట్లాడిన తీరు ఇప్పుడు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.సినిమాల్లో తన క్యూట్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంయుక్త, నిజ జీవితంలో కూడా అంతే సరదాగా మాట్లాడే వ్యక్తిత్వం కలిగినట్టుగా ఆ పోడ్‌కాస్ట్ చూస్తుంటే అర్థమవుతుంది. ముఖ్యంగా ఆమె తెలుగులో మాట్లాడే విధానం ప్రేక్షకులను మరింత ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాతనే తెలుగు నేర్చుకున్న సంయుక్త, తన మొదటి సినిమా టైమ్ లో తనకు తెలుగు రాదని నిజాయితీగా ఒప్పుకున్నారు.కానీ సెకండ్ మూవీ విరూపాక్ష టైమ్ లో తాను తెలుగు నేర్చుకున్నానని, తనకు తెలుగుని చాలా ఈజీగా నేర్పించేవాళ్లు ట్యూటర్లుగా ఉన్నారని, వారి వల్లే తాను చాలా త్వరగా తెలుగు నేర్చుకోగలిగానని, మనం ఏదైనా భాషలో మాట్లాడితే దానికి సంబంధించి ఓ బాడీ లాంగ్వేజ్ ఉంటుందని, తన మాతృభాష మాట్లాడేటప్పుడు తన బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో తెలుగు మాట్లాడేటప్పుడు కూడా తన బాడీ లాంగ్వేజ్ దాదాపు ఒకేలా ఉంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.కాగా ఆ పాడ్‌కాస్ట్‌లో సంయుక్త తెలుగులో మాట్లాడుతున్న వీడియో క్లిప్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంయుక్త తెలుగు నేర్చుకున్నప్పటికీ, ఇప్పుడు కూడా తెలుగును కొంత ఇంగ్లీష్‌తో మిక్స్ చేస్తూ మాట్లాడుతుంది. కొన్నిసార్లు ఆమె మాట్లాడే మాటలు కొంచెం బ్రోకెన్‌గా ఉన్నా, తెలుగులో మాట్లాడాలని అమ్మడు చేస్తున్న మాత్రం అభిమానులకు చాలా క్యూట్‌గా అనిపిస్తోంది. వాస్తవానికి ఇలా ఎవరైనా సగం సగం తెలుగు మాట్లాడే



సందర్భాల్లో సాధారణంగా సోషల్ మీడియాలో ట్రోలింగ్ ఎక్కువగా కనిపించినా, సంయుక్త విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. ఆమె మాట్లాడే తీరు సహజంగా ఉండటమే కాకుండా, భాషను నేర్చుకోవడానికి చేస్తున్న ప్రయత్నం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. తెలుగు మాట్లాడేందుకు ఆమె చేస్తున్న ప్రయత్నం చాలా జెన్యూన్‌గా ఉందని, హీరోయిన్ అయినా ఇంత సింపుల్‌గా మాట్లాడటం చాలా బాగుందంటూ పలువురు అభిమానులు ఆ వీడియోలకు కామెంట్లు చేస్తున్నారు. ఇక సంయుక్త కెరీర్ విషయానికొస్తే ఆమె ఇప్పటికే టాలీవుడ్‌లో వరుస విజయాలతో మంచి స్థానం సంపాదించుకుంది.

సంయుక్త నటించిన బింబిసార, సార్, విరూపాక్ష లాంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను అందుకున్నాయి. సంయుక్త చేసిన సినిమాల్లో అఖండ2 తప్ప మిగిలిన అన్నీ సినిమాలూ కమర్షియల్ గా కూడా వర్కౌట్ అయినవే. రీసెంట్ గా శర్వానంద్ తో నారీ నారీ నడుమ మురారి సినిమాతో కూడా సంయుక్త మరో హిట్ ను ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం తన చేతిలో మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులుండటంతో టాలీవుడ్‌లో ఆమెకు ఉన్న డిమాండ్ తగ్గేలా కనిపించడం లేదు. ఒకవైపు సినిమాలతో విజయాలు సాధిస్తూ, మరోవైపు సోషల్ మీడియాలో తన సహజ స్వభావంతో అభిమానులను ఆకట్టుకుంటూ సంయుక్త మీనన్ ఇప్పుడు టాలీవుడ్‌లో అత్యంత పాపులర్ హీరోయిన్‌లలో ఒకరిగా నిలుస్తోంది. ఆమె మాట్లాడే క్యూట్ తెలుగు నుంచి, అభిమానులతో కలిసిపోవాలనే ప్రయత్నం వరకు అన్నీ కలిపి ఆమెకు మరింత అభిమానాన్ని తెచ్చిపెడుతున్నాయి.

# రెండు నెలల తర్వాత ఓటీటీలోకి వస్తున్న రవితేజ సినిమా



మాస్ మహారాజ్ రవితేజ నటించిన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ భర్త మహాశయులకు విజ్ఞప్తి ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. సంక్రాంతి సందర్భంగా జనవరి 13న థియేటర్లలో రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోయినా, ఇప్పుడు డిజిటల్ వేదికపై కొత్త అవకాశాన్ని అందుకోవడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 ఈ సినిమాను మార్చి 13 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఆల్రెడీ ఓటీటీకి వచ్చేసిన సంక్రాంతి సినిమాలుసాధారణంగా ఇటీవల విడుదలైన పెద్ద సినిమాలు థియేటర్లలో రిలీజైన నెలరోజుల్లోనే ఓటీటీకి చేరుతున్న నేపథ్యంలో, భర్త మహాశయులకు విజ్ఞప్తి మాత్రం దాదాపు రెండు నెలల తర్వాత డిజిటల్ ప్రీమియర్‌కు రావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సంక్రాంతి సందర్భంగా మొత్తం ఐదు సినిమాలు విడుదల కాగా, వాటిలో అన్ని సినిమాలు దాదాపు ఇప్పటికే ఓటీటీలోకి వచ్చాయి. అయితే ఈ సినిమా మాత్రం ఆలస్యంగా స్ట్రీమింగ్‌కు వస్తుండటం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.మార్చి 13న జీ5లో భర్త మహాశయులకు విజ్ఞప్తిమార్చి 13 నుంచి భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమా జీ5లో స్ట్రీమింగ్ కు రానుందని అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచి ఆ వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. రవితేజ హీరోగా, కిషోర్ తిరుమల దర్శకత్వంలో డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మించగా, ఈ మూవీలో రవితేజ కామెడీ టైమింగ్, ఇద్దరు హీరోయిన్లతో ఆయన చేసే రొమాంటిక్ సీన్స్ ఓటీటీ ఆడియన్స్ ను అలరిస్తాయని అంతా భావిస్తున్నారు.భార్య- ప్రియురాలి మధ్య నలిగిపోయే భర్త కథ..ఇక ఈ మూవీ కథ విషయానికొస్తే, ఇది ఒక భర్త జీవితం చుట్టూ తిరుగుతుంది. బిజినెస్ డీల్ కోసం స్పెయిన్‌కు వెళ్లిన హీరో అక్కడ ఒక మహిళతో పరిచయం పెంచుకుంటాడు. అదే సమయంలో అతని భార్య మాత్రం చాలా పొసెసివ్ స్వభావం కలిగిన వ్యక్తి. ఈ ఇద్దరి మధ్య చిక్కుకుపోయిన భర్త ఎదుర్కొనే పరిస్థితులు, అతడు పడే ఇబ్బందులు, వాటి నుంచి బయటపడేందుకు చేసే ప్రయత్నాలే కథకు ప్రధాన బలం. భార్య- ప్రియురాలు మధ్య నలిగే భర్త పరిస్థితిని హాస్యభరితంగా చూపిస్తూ డైరెక్టర్ కథను చాలా ఎంటర్టైనింగ్ గా ముందుకు నడిపించారు.రెండు నెలల తర్వాత ఓటీటీలోకి.. రీసెంట్ గా సినీ పరిశ్రమలో థియేట్రికల్ రిలీజ్- ఓటీటీ రిలీజ్ మధ్య కనీసం ఎనిమిది వారాల గ్యాప్ ఉండాలనే చర్చలు జరుగుతున్న సమయంలో భర్త మహాశయులకు విజ్ఞప్తి మూవీ డిజిటల్ రిలీజ్ ఆసక్తికరంగా మారింది. సాధారణంగా నెలరోజుల్లోనే ఓటీటీకి వచ్చే సినిమాల మధ్య పోటీ ఎక్కువగా ఉండగా, ఈ సినిమా ఆలస్యంగా రావడం వల్ల కొత్తగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. థియేటర్లలో ఓ మోస్తరు రెస్పాన్స్ తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో ఏ మేర అలరిస్తుందనేది చూడాలి. ఒకవేళ ఈ సినిమా ఓటీటీలో మంచి రెస్పాన్స్ ను అందుకుంటే, ఫ్యూచర్ లో సినిమాల థియేటర్- ఓటీటీ విండోపై జరుగుతున్న చర్చలకు ఇదొక కొత్త మార్గాన్ని చూపే అవకాశముంది.

# త్రిష.. సైలెంట్ గా ఉండడం బెటరా?

కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరో విజయ్, హీరోయిన్ త్రిష చుట్టూ జరుగుతున్న చర్చలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. వీరిద్దరి గురించి వస్తున్న వార్తలు, వాటిపై వస్తున్న పొలిటికల్ కామెంట్స్, సోషల్ మీడియాలో ఆర్గ్యుమెంట్స్.. ఇప్పుడు తమిళ సినీ, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీస్తున్నాయి. ఈ నేపథ్యంలో త్రిష రెస్పాన్స్ పై కూడా రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల ఒక రాజకీయ నాయకుడు విజయ్, త్రిష గురించి వ్యాఖ్యలు చేయడం వివాదానికి దారితీసింది. ఆ కామెంట్స్ పై త్రిష రెస్పాండ్ అవుతూ.. అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో మరోవైపు విజయ్ వ్యక్తిగత జీవితం గురించి కూడా కొన్ని రోజులుగా పలు వార్తలు బయటకు వస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఆయన భార్య సంగీత విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారని, చెంగల్పట్టు కోర్టులో పిటిషన్ వేశారని, దానికి ఒక నటి కారణమని ప్రచారం సోషల్ మీడియాలో కొన్ని రోజులుగా జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో విజయ్, త్రిష కలిసి ఒక పబ్లిక్ ఈవెంట్ కు కలిసి హాజరవడం మరింత చర్చకు దారితీసింది. ఆ పరిణామాల తర్వాత తమిళ సినీ పరిశ్రమలో కొందరు నటులు ఆ విషయంపై పరోక్షంగా వ్యాఖ్యలు చేయడం మొదలుపెట్టారు.కొందరు సరదాగా వ్యాఖ్యలు చేస్తుండగా, మరికొందరు జోకుల రూపంలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఇటీవల నటుడు పార్తీబన్ చేసిన వ్యాఖ్యలు కూడా ఆ చర్చను మళ్లీ వేడెక్కించాయి. కుందవై (పొన్నియన్ సెల్వన్ లో త్రిష పాత్ర పేరు) ఇంట్లోనే ఉండాలని, అప్పుడు ఎలాంటి సమస్యలు రావని అన్నారు. అయితే వాటిపై త్రిష సోషల్ మీడియాలో స్పందిస్తూ.. పరోక్షంగా గట్టి కౌంటర్ ఇచ్చింది. త్రిష రెస్పాన్స్ తర్వాత ఆ అంశంపై మళ్లీ చర్చ మొదలైంది.కొందరు నెటిజన్లు త్రిష స్పందించడం సరైనదేనని భావిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె మౌనం పాటించడం బెటర్ అని అంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం విజయ్ రాజకీయాల్లోకి పూర్తి స్థాయిలో ఎంట్రీ ఇచ్చిన వేళ.. ఇలాంటి వివాదాలు ఆయనకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని చెప్పాలి. అందుకే త్రిష తరచుగా స్పందించడం కంటే కొంతకాలం మౌనం పాటిస్తే మంచిదనే అభిప్రాయం వినిపిస్తోంది. మరోవైపు త్రిష అభిమానులు మాత్రం ఆమెపై వస్తున్న విమర్శలు అన్యాయమని అంటున్నారు. ఎవరు తప్పు చేసినా స్పందించే హక్కు ఆమెకు ఉందని వారు చెబుతున్నారు. అయితే కొందరు మాత్రం ఇప్పుడు ఎలాంటి వివాదాలపై కూడా స్పందించడం వల్ల మరింత చర్చ పెరుగుతుందని భావిస్తున్నారు. మొత్తానికి విజయ్- త్రిష చుట్టూ తిరుగుతున్న వివాదం ఇప్పట్లో ముగిసే సూచనలు కనిపించడం లేదు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794